# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 105 ఆదివారం 18-01-2026 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## మున్సిపాలిటీ ఎన్నికలలో జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ పోటీ




జాతీయ ఉపాధ్యక్షుడు తెలంగాణ ఇంచార్జ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు

క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ జనవరి 17

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పోటీ చేస్తుందని పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల పట్టణంలో పార్టీ ఫ్లెక్సీలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల చేతివృత్తుల వారి ఐక్యత తో పార్టీ పోటీ చేస్తుందన్నారు. తమ పార్టీ న్యూఢిల్లీ రిజిస్టర్ అండ్ పొలిటికల్ పార్టీగా నమోదైన పార్టీ అని గత ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో పోటీ చేసినట్లు తెలిపారు. తమ పార్టీ చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్నదని వారి సంక్షేమ అభివృద్ధికి పోటీ పడుతుందన్నారు. సామాజిక న్యాయం అవగాహన హక్కుల కోసం పోరాటం చేస్తుందని అంతరించిపోతున్న చేతి వృత్తులను కాపాడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేయదలచుకున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు తనని సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆశ వర్కర్లకు యూనిఫాం చీరలు పంపిణీ



క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 17 చిలుకూరు మండల ప్రతినిధి

చిలుకూరు మండలంలోని ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సబ్ సెంటర్ల లో పనిచేసే ఆశా వర్కర్లకు ఈరోజుప్రభుత్వం ద్వారా వచ్చిన చీరలు చిలుకూరు పీహెచ్సీ సెంటర్ డాక్టర్ సుభాష్ గారి చేతులమీదుగా ఆశ వర్కర్లకు యూనిఫామ్ చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, ఉపసర్పంచ్ బెల్లంకొండ నాగయ్య , స్టాఫ్ నర్స్ ఇందిరా గారు ఆశా వర్కర్లు, సరిత ,పద్మ ,నాగమణి, ఇమాంబి మరియు గ్రామ పెద్దలు , ప్రజలు పాల్గొన్నారు.



## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి ఏఈఓ ఆదేశాలు

క్రైమ్ కౌంటర్ న్యూస్ త్రిపురారం జనవరి 17 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ అనంతగిరి మండల కేంద్రంలోని తిరుపరారం గ్రామంలో

(ఏ ఈ ఓ)గ్రామ ప్రజలందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

త్రిపురారం గ్రామ ప్రజలందరూ

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి. భూభారతి పోర్టల్ లో భూమి ఉన్న ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం మరియు ఆధార్ లింక్ అయిన ఫోనుతో దగ్గర లోని మీసేవ లేదా మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏ ఈ ఓ)లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు చేసుకోవలెను. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరూ వినియోగించు కోవాలి అని. ఏ ఈ ఓ, త్రిపురారం క్లస్టర్ తెలిపారు .

# సీఎం కప్ 2025 ప్రారంభం.. 46 క్రీడాంశాల్లో పోరు..




తెలంగాణను క్రీడల హబ్‌గా మార్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ముఖ్యమంత్రి కప్ 2025' రెండో ఎడిషన్‌ను ప్రారంభించారు. 2036 ఒలింపిక్సే ధ్యేయంగా "గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు" అనే నినాదంతో ఈ క్రీడలను రూపొందించారు. మొత్తం 46 క్రీడాంశాల్లో పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు అంచెల్లో ఈ పోటీలు జరుగుతాయి. పారదర్శకత కోసం ప్రతి క్రీడాకారుడికి డిజిటల్ గుర్తింపు కార్డులు, ఏఐ మానిటరింగ్ వంటి సాంకేతికతను వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా రంగంలో నూతన శకాన్ని ఆవిష్కరిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన 'ప్రజాపాలన ఉ ప్రగతి బాట' కార్యక్రమంలో 'ముఖ్యమంత్రి కప్ 2025' రెండో దశను ఘనంగా ప్రారంభించారు. 'గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు ఉ ఛాంపియన్ల తయారీ' అనే నినాదంతో రూపొందించిన ఈ క్రీడల లోగో, బ్రోచర్, క్రీడా దుస్తులను ఆయన ఆవిష్కరించారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్రీడా విజన్ లో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

### ఐదు అంచెల క్రీడా సంబరం..

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు ఈ పోటీలను ఐదు స్థాయిలలో ప్రభుత్వం నిర్వహిస్తోంది. మొత్తం 46 రకాల క్రీడాంశాలలో ఈ పోటీలు జరగనున్నాయి. షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి.

- పంచాయతీ స్థాయి: జనవరి 17 నుండి 22 వరకు.
- మండల మరియు మున్సిపల్ స్థాయి: జనవరి 28 నుండి 31 వరకు.
- నియోజకవర్గ స్థాయి: ఫిబ్రవరి 3 నుండి 5 వరకు.
- జిల్లా స్థాయి: ఫిబ్రవరి 9 నుండి 12 వరకు.
- రాష్ట్ర స్థాయి: ఫిబ్రవరి 20 నుండి 23 వరకు.

### సాంకేతికతతో పారదర్శకత..

ఈ ఏడాది ముఖ్యమంత్రి కప్ పోటీలలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ప్రతి క్రీడాకారుడికి ప్రత్యేక డిజిటల్ గుర్తింపు కార్డులను కేటాయించారు. కృత్రిమ మేధ సాయంతో క్రీడాకారుల ప్రదర్శనను పర్యవేక్షించడం, 'టి-గేమ్స్' యాప్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం, క్రీడాకారుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయడం వంటి వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టారు. దీనివల్ల పారదర్శకత పెరగడమే కాకుండా.. ప్రతిభ ఉన్న క్రీడాకారులను దీర్ఘకాలికంగా పర్యవేక్షించడానికి వీలవుతుంది.

### గ్రామీణ ప్రతిభకు ప్రపంచ వేదిక...

తెలంగాణను క్రీడల హబ్‌గా మార్చాలనే సంకల్పంతో ప్రభుత్వం క్రీడా రంగానికి భారీ నిధులను కేటాయిస్తోంది. కేవలం క్రీడలే కాకుండా.. క్రీడా విజ్ఞానం, క్రీడా విద్య అండ్ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ అందించనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా క్రీడాకారులు, దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడనుంది. క్రీడాకారులకు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించేలా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ క్రీడల ద్వారా ఎంపికైన ఉత్తమ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'లో ఉన్నత స్థాయి శిక్షణ అందించనున్నారు.

## రీల్స్ స్టార్లకు సజ్జనార్ వార్నింగ్



లక్కీ డ్రా పేరుతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. కార్లు, ప్లాట్లు ఇస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ముసుగులో సాగుతున్న 'లక్కీ డ్రా' దందాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్ వేదికగా భారీ బిల్డప్‌లు ఇస్తూ.. అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. గతంలో సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ అడ్డంగా దొరికిపోయిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం వాటిపై ఆంక్షలు కఠినతరం చేయడంతో.. ఇప్పుడు వీరు 'లక్కీ డ్రా'ల పేరుతో కొత్త వేషాలు వేశారని సీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ ధరకే కార్లు, బైకులు, ఖరీదైన ప్లాట్లు, డీజే సిస్టమ్స్ ఇస్తామంటూ నమ్మబలికి ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. వేల సంఖ్యలో కూపన్లు అమ్మి, చివరకు తమకు కావాల్సిన వారికే బహుమతులు ఇస్తూ లేదా అసలు ఇవ్వకుండానే చేతులెత్తేస్తూ భారీ మోసాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు.

2 లో

## నిరుద్యోగులకు సూపర్ న్యూస్..



ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగులకు శుభవార్త. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణకు నోటిఫికేషన్ విడుదలైంది. 100 మందికి ఐదు నెలల పాటు ఫౌండేషన్ కోర్సుతో పాటు భోజనం, వసతి కల్పిస్తారు. (RRB), బ్యాంకింగ్, (SSC) పరీక్షలకు సిద్ధం చేస్తారు. ఫిబ్రవరి 8న ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. రెండేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. వరంగల్ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో కలిసి ఈ ఉచిత కోచింగ్ వివరాలను వెల్లడించారు. ఈ అవకాశం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన అభ్యర్థులందరికీ ఒక గొప్ప వరమని చెప్పవచ్చు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, వారికి ఐదు నెలల పాటు 'ఫౌండేషన్ కోర్స్' అందిస్తారు. కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులను స్టేట్ లెవల్ పోటీ పరీక్షలతో పాటు, నేషనల్ లెవల్‌లో నిర్వహించే ఆర్‌ఆర్‌బీ, బ్యాంకింగ్, మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్వం టి పరీక్షలకు సిద్ధం చేస్తారు.

2 లో

## రీల్స్ స్టార్లకు సజ్జనార్ వార్నింగ్



లక్కీ డ్రా పేరుతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. కార్లు, ప్లాట్లు ఇస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ముసుగులో సాగుతున్న 'లక్కీ డ్రా' దందాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్ వేదికగా భారీ బిల్డప్‌లు ఇస్తూ.. అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. గతంలో సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ అడ్డంగా దొరికిపోయిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం వాటిపై ఆంక్షలు కఠినతరం చేయడంతో.. ఇప్పుడు వీరు 'లక్కీ డ్రా'ల పేరుతో కొత్త వేషాలు వేశారని సీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ ధరకే కార్లు, బైకులు, ఖరీదైన ప్లాట్లు, డీజే సిస్టమ్స్ ఇస్తామంటూ నమ్మబలికి ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. వేల సంఖ్యలో కూపన్లు అమ్మి, చివరకు తమకు కావాల్సిన వారికే బహుమతులు ఇస్తూ లేదా అసలు ఇవ్వకుండానే చేతులెత్తేస్తూ భారీ మోసాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. ఇలాంటి ప్రైజ్ చిట్స్, లక్కీ డ్రాలు నిర్వహించడం భారత రాజ్యాంగం ప్రకారం నేరమని ట్వీట్ చేశారు. 'రీల్స్‌లో బిల్డప్.. రియాలిటీలో ఫ్రాడ్! లక్కీ డ్రా ఇన్‌ఫ్లుయెన్సర్ల పట్ల జాగ్రత్త! సోషల్ మీడియాలో కొంతమంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ లక్కీ డ్రాల పేరుతో మోసాలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రాలు అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారు. అమాయకపు ప్రజల ఆశను ఆసరాగా చేసుకుని నిండా ముంచుతున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రకారం కేసులు నమోదు చేస్తాం. మోసాలకు పాల్పడే వారు సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్లైనా సరే.. ఎవరినీ ఉపేక్షించేది లేదు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవు. అని సజ్జనార్ హెచ్చరించారు. సామాన్య ప్రజల ఆశను పెట్టుబడిగా మార్చుకుంటున్న ఈ 'డిజిటల్ దోపిడీ' పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. అతి తక్కువ ధరకే లగ్జరీ వస్తువులు వస్తాయనే భ్రమలో పడి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని కోరుతున్నారు. సోషల్ మీడియాలో చూసేవన్నీ నిజం కావని, ముఖ్యంగా నగదు చెల్లింపులు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## ఆ భూములు కోల్పోయే యజమానులకు..




హైదరాబాద్‌లో చెరువుల పరిరక్షణ, నాళాల విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం వినూత్నమైన టీడీఆర్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. భూసేకరణ సమస్యలను అధిగమించేందుకు, తమ పట్టా భూములను వదులుకునే యజమానులకు భారీ పరిహారాన్ని ఆఫర్ చేస్తోంది. చెరువుల ఎఫ్.టి.ఎల్ పరిధిలో భూమి కోల్పోయిన వారికి 200 శాతం, బఫర్ జోన్ లో 300 శాతం, నాళాల వెడల్పు పెంపునకు భూమి ఇస్తే 400 శాతం టిడిఆర్ సర్టిఫికెట్లు అందజేస్తారు. వీటిని మార్కెట్లో విక్రయించుకునేలా బిల్డింగ్ నియమాల్లో మార్పులు చేశారు. పది అంతస్తుల కంటే ఎక్కువ ఎత్తు ఉండే భవన నిర్మాణాల్లో 10 శాతం టీడీఆర్ వాడటం తప్పనిసరి చేశారు. ఈ నిర్ణయం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు బాధితులకు ఆర్థిక లబ్ధి చేకూరనుంది. హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ, నాళాల విస్తరణ పనులను వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక వినూత్నమైన విధానాన్ని ప్రవేశపెట్టింది. నగర అభివృద్ధిలో భూసేకరణ అనేది ఎప్పుడూ ఒక పెద్ద సవాలుగా ఉంటుంది. ముఖ్యంగా నీటి వనరుల సమీపంలో ఉన్న పట్టా భూములను సేకరించేటప్పుడు యజమానులకు నష్టం కలగకుండా ఉండేందుకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ 'ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్' (టీడీఆర్) విధానాన్ని మరింత బలోపేతం చేసింది.

### భారీ స్థాయిలో ప్రోత్సాహకాలు..

నగరంలోని జలవనరుల పునరుద్ధరణ కోసం తమ భూములను ప్రభుత్వానికి అప్పగించే వారికి ప్రభుత్వం ఆకర్షణీయమైన పరిహారాన్ని ప్రకటిస్తోంది. భూమి ఉన్న ప్రాంతాన్ని బట్టి ఈ టిడిఆర్ శాతం మారుతుంది. చెరువుల ఎఫ్.టి.ఎల్ పరిధిలో.. భూమి కోల్పోయిన వారికి 200 శాతం టిడిఆర్ ఇస్తారు. బఫర్ జోన్ పరిధి.. చెరువుల రక్షణ గట్టు ప్రాంతంలో భూమి ఇచ్చేవారికి 300 శాతం టిడిఆర్ అందుతుంది. నాళాల విస్తరణ విషయానికి వస్తే.. వరద నీటి కాలువల వెడల్పు పెంపు కోసం భూమి ఇచ్చేవారికి ఏకంగా 400 శాతం టిడిఆర్ కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ప్రభుత్వానికి నగదు రూపంలో చెల్లించాల్సిన భారం తగ్గడమే కాకుండా.. భూమి కోల్పోయిన యజమానులకు భవిష్యత్తులో ఇతర ప్రాంతాల్లో అదనపు అంతస్తుల నిర్మాణం చేపట్టేందుకు లేదా ఆ హక్కులను ఇతరులకు అమ్ముకునేందుకు గొప్ప అవకాశం లభిస్తుంది. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండిఏ వంటి సంస్థలు చేపట్టే పనుల కోసం భూమిని సేకరించినప్పుడు, సరైన రెవెన్యూ పత్రాలు ఉన్న వారికి వెంటనే సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ఒకవేళ సదరు భూమిపై కోర్టు వివాదాలు ఉంటే.. ఆ సర్టిఫికెట్లను 'టీడీఆర్ బ్యాంక్'లో భద్రపరుస్తారు. వివాదం పరిష్కారం అయిన తర్వాత అసలైన యజమానికి వాటిని అందజేస్తారు.

## నిరుద్యోగులకు సూపర్ న్యూస్..



ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగులకు శుభవార్త. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణకు నోటిఫికేషన్ విడుదలైంది. 100 మందికి ఐదు నెలల పాటు ఫౌండేషన్ కోర్సుతో పాటు భోజనం, వసతి కల్పిస్తారు. (RRB), బ్యాంకింగ్, (SSC) పరీక్షలకు సిద్ధం చేస్తారు. ఫిబ్రవరి 8న ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. రెండేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. వరంగల్ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో కలిసి ఈ ఉచిత కోచింగ్ వివరాలను వెల్లడించారు. ఈ అవకాశం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన అభ్యర్థులందరికీ ఒక గొప్ప వరమని చెప్పవచ్చు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, వారికి ఐదు నెలల పాటు 'ఫౌండేషన్ కోర్స్' అందిస్తారు. కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులను స్టేట్ లెవల్ పోటీ పరీక్షలతో పాటు, నేషనల్ లెవల్‌లో నిర్వహించే ఆర్‌ఆర్‌బీ, బ్యాంకింగ్, మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్వం టి పరీక్షలకు సిద్ధం చేస్తారు.

### అర్హతలు మరియు ఎంపిక విధానం

- ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు పలు అర్హతలు కలిగి ఉండాలి.
- గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- అభ్యర్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షలకు మించకూడదు.
- అభ్యర్థులను ఫిబ్రవరి 8న నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు.
- ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది.

### రిజర్వేషన్ల వివరాలు

సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ సీట్లను కేటాయించారు. ఎస్సీ అభ్యర్థులకు: 75%, ఎస్టీ అభ్యర్థులకు: 10%, బీసీ అభ్యర్థులకు: 15%, మొత్తం సీట్లలో మహిళలకు 33 శాతం, దివ్యాంగులకు 5 శాతం అంతర్గత రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 30 వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సమయంలో పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల మెమోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మరియు ఆధార్ కార్డు వంటి పత్రాలను సిద్ధం చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం 040-23546552 లేదా 95428 34507 నంబర్లను సంప్రదించవచ్చు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రభుత్వ ఉద్యోగ కలను సాకారం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## 6 నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్లు..



తెలంగాణ మోడల్ స్కూళ్లలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల షెడ్యూల్ విడుదలైంది. 6వ తరగతితో పాటు 7-10 తరగతుల్లో ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు స్వీకరించి, ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. గ్రామీణ విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యం. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూళ్లలో నాణ్యమైన విద్యను కోరుకునే విద్యార్థులకు గుడ్‌న్యూస్. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ శుక్రవారం అధికారికంగా విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించడమే ఈ పాఠశాలల ప్రధాన లక్ష్యం. ఈ నోటిఫికేషన్ ద్వారా 6వ తరగతిలో కొత్తగా ప్రవేశాలు కల్పించడంతో పాటు, 7 నుంచి 10వ తరగతి వరకు వివిధ కారణాల వల్ల ఏర్పడిన ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 194 మోడల్ స్కూళ్లలో ఈ ప్రవేశాలు ఉంటాయి. విద్యార్థులు తమకు సమీపంలోని లేదా సంబంధిత మండలంలోని పాఠశాలల్లో సీటు పొందేందుకు ఈ ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుంది.

### దరఖాస్తు ప్రక్రియ నుండి పరీక్ష నిర్వహణ వరకు షెడ్యూల్:

- దరఖాస్తుల స్వీకరణ: జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
- హాల్ టికెట్ల డౌన్‌లోడ్: ఏప్రిల్ 9 నుండి అందుబాటులో ఉంటాయి.
- పరీక్ష తేదీ: ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది.
- పరీక్ష సమయం: 6వ తరగతికి ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు.
- 7 నుండి 10వ తరగతి వరకు: మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:00 వరకు.

### దరఖాస్తు రుసుము, విధానం

ప్రవేశ పరీక్షకు హాజరయ్యే ఓసీ (రాజ) విద్యార్థులు రూ. 200 దరఖాస్తు ఫీజు చెల్లించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన విద్యార్థులకు రాయితీ కల్పిస్తూ రూ. 125 ఫీజుగా నిర్ణయించారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్(స్త్రఎర్.వశ్రీఖఅస్త్రుఱఖ.స్త్రశీజ.ఱఅ) ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలి.

## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల జాబితా ప్రకటన..



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల కోసం మేయర్లు, చైర్‌పర్సన్ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మొత్తం పదవుల్లో 50 శాతాన్ని మహిళలకు కేటాయించినట్లు మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి వెల్లడించారు. కీలకమైన హైదరాబాద్ మేయర్ పీఠంతో పాటు ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్‌లను మహిళా జనరల్‌కు కేటాయించారు. మహబూబ్‌నగర్ బీసీ మహిళకు, కొత్తగూడెం ఎస్టీ జనరల్, రామగుండం ఎస్సీ జనరల్, కరీంనగర్ మరియు మంచిర్యాల బీసీ జనరల్‌కు దక్కాయి. గ్రేటర్ వరంగల్ మాత్రం అన్‌రిజర్వుడ్‌గా ఉంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపాలిటీల చైర్‌పర్సన్ల పదవులకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం శనివారం అధికారికంగా ఖరారు చేసింది. మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ శ్రీదేవి ఈ మేరకు వివరాలను వెల్లడించారు. సామాజిక సమీకరణాలు, జనాభా ప్రాతిపదికన ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లను ముందుగా నిర్ణయించి.. అనంతరం లాటరీ పద్ధతిలో మహిళలకు.. బీసీలకు స్థానాలను కేటాయించారు.

మహిళలకు సగం పీఠాలు..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ 50 శాతం పదవులను వారికే కేటాయించారు. మొత్తం 10 కార్పొరేషన్లలో 5 మేయర్ పీఠాలను మహిళలు అధిరోహించనున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) మేయర్ పదవిని జనరల్ మహిళకు కేటాయించడం విశేషం.

కార్పొరేషన్ల వారీగా మేయర్ రిజర్వేషన్లు..

ప్రభుత్వం విడుదల చేసిన జాబితా ప్రకారం పది కార్పొరేషన్ల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్‌ఎంసీ): మహిళా జనరల్

ఖమ్మం: మహిళా జనరల్

నల్గొండ: మహిళా జనరల్

నిజామాబాద్: మహిళా జనరల్

మహబూబ్‌నగర్: బీసీ మహిళ

కొత్తగూడెం: ఎస్టీ జనరల్

రామగుండం: ఎస్సీ జనరల్

మంచిర్యాల: బీసీ జనరల్

కరీంనగర్: బీసీ జనరల్

గ్రేటర్ వరంగల్: జనరల్ (అన్‌రిజర్వుడ్)

మున్సిపాలిటీల కేటాయింపులు..

రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలలో చైర్మన్ పదవులకు కూడా స్పష్టత వచ్చింది. వీటిలో 5 స్థానాలను ఎస్టీలకు, 17 స్థానాలను ఎస్సీలకు కేటాయించారు. వెనుకబడిన తరగతులకు (బీసీ) మొత్తం 38 పీఠాలు దక్కగా అందులో.. 19 స్థానాలను బీసీ మహిళలకు కేటాయించారు. మిగిలిన స్థానాలను జనరల్ కేటగిరీ కింద ఉంచారు. ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేసింది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు ఉండగా.. అందులో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ అత్యధిక ఓటర్లతో మొదటి స్థానంలో ఉండగా.. కొత్తగూడెం తక్కువ ఓటర్లను కలిగి ఉంది. గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. రిజర్వేషన్లు ఖరారు కావడంతో రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టాయి.

## మటన్ ధరలను పెంచారని..



కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలో మటన్ ధరలు అమాంతం పెరగడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఉన్న తాడ్వాయి, గాంధారి మండలాల్లో మేక మాంసం కిలో 600 రూపాయలకు అమ్ముతుంటే.. లింగంపేటలో మాత్రం 800 రూపాయలు వసూలు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. అలాగే పొట్టేలు మాంసం ధరను ఇతర ప్రాంతాల కంటే 200 రూపాయలు అదనంగా పెంచి 900 రూపాయలకు విక్రయిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. ధరలు పెంచడమే కాకుండా.. అనారోగ్యంతో ఉన్న జీవాల మాంసాన్ని అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలో మాంసం ధరల పెరుగుదలపై స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ మాంసం విక్రయదారులు ఇష్టానుసారంగా ధరలను పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. కేవలం కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇతర మండలాల్లో తక్కువ ధరకే మాంసం లభిస్తుండగా... ఇక్కడ మాత్రం భారీగా వసూలు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

లింగంపేట గ్రామస్తుల కథనం ప్రకారం.. పక్కనే ఉన్న తాడ్వాయి మరియు గాంధారి మండలాల్లో మేక మాంసం కిలో 600 రూపాయలకే లభిస్తోంది. కానీ లింగంపేటలో మాత్రం విక్రయదారులు ఏకంగా 800 రూపాయలు వసూలు చేస్తున్నారు. అంటే కిలోకు 200 రూపాయల వ్యత్యాసం ఉండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పొట్టేలు మాంసం ధర ఇతర చోట్ల 700 రూపాయలు ఉండగా.. ఇక్కడ 900 రూపాయలకు విక్రయిస్తున్నారు. పండుగలు లేదా శుభకార్యాల సమయంలో విక్రయదారులు సిండికేట్‌గా మారి ఇలా ధరలు పెంచుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

### నాణ్యతపై ఆందోళన..

ధరలు పెంచడమే కాకుండా.. మాంసం నాణ్యత విషయంలో కూడా తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. అనారోగ్యంతో ఉన్న మేకలు, గొర్రెలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటి మాంసాన్ని ప్రజలకు విక్రయిస్తున్నారని కొందరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. మాంసం విక్రయ కేంద్రాల వద్ద కనీస శుభ్రత పాటించడం లేదని.. పాత మాంసాన్ని కూడా కలిపి విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి.



## ఆర్సీబీ విజయదుందుభి.



నేటి (జనవరి 17, 2026) మహిళల ప్రీమియర్ లీగ్ (ఢబ్ల్యూపీఎల్ 2026) డబుల్ హెడర్ ధమాకాతో క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన రెండు కీలక పోరుల్లో అనూహ్య ఫలితాలు నమోదయ్యాయి. మధ్యాహ్నం జరిగిన తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌పై యూపీ వారియర్స్ 22 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, ఈ సీజన్‌లో వరుసగా రెండో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్, కెప్టెన్ మెగ్ లానింగ్ (70) మరియు ఫోబీ లిచ్‌ఫీల్డ్ (61) వీరోచిత అర్ధ సెంచరీల సాయంతో నిర్ణీత 20 ఓవర్లలో 187/8 పరుగుల భారీ స్కోరు సాధించింది. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు 119 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని జోడించి ముంబై బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు. ముంబై బౌలర్లలో అమెలియా కెర్ ఆఖరి ఓవర్లో మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ కోల్పోయినప్పటికీ, డబ్ల్యూపీఎల్ చరిత్రలో 50 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డు సృష్టించింది. 188 పరుగుల ఛేదనలో ముంబై ఇండియన్స్ తడబడింది. టాప్ ఆర్డర్ వైఫల్యంతో 69 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో అమెలియా కెర్ (49 నాటౌట్), అమంజోత్ కౌర్ (41) పోరాడినప్పటికీ ఫలితం లేకపోయింది. శిఖా పాండే తన పదునైన బౌలింగ్‌తో ముంబైని కట్టడి చేసి యూపీకి అద్భుత విజయాన్ని అందించింది. ఇక సాయంత్రం జరిగిన రెండో మ్యాచ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) తన జైత్రయాత్రను కొనసాగిస్తూ ఢిల్లీ క్యాపిటల్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్, ఓపెనర్ షెఫాలీ వర్మ (62) మెరుపు ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, మిగిలిన బ్యాటర్లు విఫలం కావడంతో 20 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌట్ అయింది. ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ 3 వికెట్లతో ఢిల్లీ నడ్డి విరిచింది. అనంతరం 167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి కెప్టెన్ స్మృతి మంధాన మరుపురాని ఇన్నింగ్స్‌తో బాసటగా నిలిచింది. కేవలం 4 పరుగుల తేడాతో సెంచరీ చేజార్చుకున్న మంధాన (98), జార్జియా వోల్ (50 నాటౌట్)తో కలిసి జట్టును సునాయసంగా విజయతీరాలకు చేర్చింది. ఈ విజయంతో ఆర్సీబీ వరుసగా నాలుగు గెలుపులతో పట్టికలో తన అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ఈ రెండు మ్యాచ్‌లతో నవీ ముంబైలో లీగ్ దశ తొలి అంకం ముగియగా, జనవరి 19 నుండి టోర్నీ వడోదరకు తరలనుంది. నేటి మ్యాచ్‌ల్లో మెగ్ లానింగ్ మరియు స్మృతి మంధాన చూపిన క్లాస్ బ్యాటింగ్ అభిమానులకు అసలైన టీ20 మజాను అందించింది.నవీ ముంబై వేదికగా జరిగిన ఈ పోరాటాలు టోర్నీలోనే అత్యంత ఆసక్తికరంగా నిలిచాయి. తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించిన యూపీ వారియర్స్ జట్టులో ఆస్ట్రేలియా ద్వయం మెగ్ లానింగ్ మరియు ఫోబీ లిచ్‌ఫీల్డ్ ఆడిన ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 119 పరుగులు జోడించి ముంబై బౌలింగ్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ముఖ్యంగా లిచ్‌ఫీల్డ్ 33 బంతుల్లోనే తన అర్ధ సెంచరీ పూర్తి చేసి మైదానం నలుమూలలా షాట్లతో హోరెత్తించింది. ముంబై ఫీల్డర్లు పలు క్యాచ్‌లను చేజార్చడం వారి కొంపముంచింది. లక్ష్య ఛేదనలో ముంబై స్టార్ బ్యాటర్లు హేలీ మాథ్యూస్, హర్మన్‌ప్రీత్ కౌర్ విఫలమవ్వడం ఆ జట్టుకు పెద్ద దెబ్బ. అయితే ఆఖర్లో అమేలియా కెర్ (49 నాటౌట్) మరియు అమంజోత్ కౌర్ (41) అద్భుతమైన పోరాట పటిమను కనబరిచారు. వీరిద్దరూ 45 బంతుల్లోనే 83 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి ఒకానొక దశలో ముంబై గెలుస్తుందేమో అన్న ఆశలు కల్పించారు. కానీ టీమ్ ఇండియా వెటరన్ బౌలర్ శిఖా పాండే తన అనుభవాన్ని రంగరించి అమంజోత్ కౌర్‌ను అవుట్ చేయడంతో ముంబై ఆశలు ఆవిరయ్యాయి.



## టీ20ల్లోకి శ్రేయస్ అయ్యర్, రవి బిష్ణోయ్ రీ ఎంట్రీ..





ఐసీసీ టీ 20 వరల్డ్‌కప్ 2026 ప్రారంభానికి ముందు భారత జట్టులో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఇటీవల వరుసగా గాయపడిన తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్ స్థానాల్లో న్యూజిలాండ్‌తో జరిగే టీ 20 సిరీస్‌కు శ్రేయస్ అయ్యర్, రవి బిష్ణోయ్‌లను బీసీసీఐ ఎంపిక చేసింది. శ్రేయస్ అయ్యర్ చాలా కాలం తర్వాత టీ 20 జట్టులోకి తిరిగి రావడం విశేషం. ఈ మార్పులు మిడిల్ ఆర్డర్‌లో టీమిండియాను మరింత బలంగా చేయనున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026కి ముందు భారత టీ20 జట్టులో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు గాను గాయపడిన తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్ స్థానాల్లో శ్రేయస్ అయ్యర్ , రవి బిష్ణోయ్‌లను బీసీసీఐ ఎంపిక చేసింది. ఈ నిర్ణయంతో టీ20 జట్టులోకి శ్రేయస్ అయ్యర్ చాలా కాలం తర్వాత తిరిగి రావడం విశేషంగా మారింది. విజయ్ హజారే ట్రోఫీ ప్రాక్టీస్ సెషన్ సమయంలో తిలక్ వర్మకు కడుపు భాగంలో అసౌకర్యం కలగడంతో తొలి మూడు టీ20 మ్యాచ్‌లకు అతను దూరమయ్యాడు. దీంతో సెలక్టర్లు శ్రేయస్ అయ్యర్‌ను తిరిగి జట్టులోకి పిలిచారు. శ్రేయస్ చివరిసారిగా 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ మ్యాచ్‌లో అర్ధశతకం సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్ తొలి వన్డే మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తుండగా పక్కటెముల వద్ద గాయం పాలయ్యాడు. స్కాన్ల తర్వాత అతనికి సైడ్ స్ట్రెయిన్‌గా నిర్ధారణ కావడంతో పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో వన్డే సిరీస్‌తో పాటు ఐదు టీ-20 మ్యాచ్‌ల సిరీస్‌కూ సుందర్ దూరమయ్యాడు. అతని స్థానంలో రవి బిష్ణోయ్‌ను టీ20 జట్టులోకి ఎంపిక చేశారు.

ఈ విషయమై బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో సుందర్ గాయానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించింది. కొద్ది రోజుల విశ్రాంతి అనంతరం అతను బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చికిత్స తీసుకుంటాడని తెలిపింది. శ్రేయస్ అయ్యర్ రాకతో భారత మిడిల్ ఆర్డర్ మరింత బలపడనుంది. అనుభవం ఉన్న బ్యాటర్‌గా, ఒత్తిడిలో నిలబడే సామర్థ్యం ఉన్న ఆటగాడిగా అతను జట్టుకు కీలకంగా మారనున్నాడు. న్యూజిలాండ్ సిరీస్ టీ20 వరల్డ్ కప్‌కు ముందు చివరి సన్నాహకంగా ఉండటంతో ఈ అవకాశాన్ని శ్రేయస్ పూర్తిగా ఉపయోగించుకుంటాడా అనే ఆసక్తి నెలకొంది. ఇక తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్ ఇద్దరూ ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే టీ20 వరల్డ్ కప్‌కు సమయానికి కోలుకుంటారా లేదా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. ఒకవేళ టీ20 వరల్డ్‌కప్ సమయానికి ఈ ఇద్దరూ కోలుకోకపోతే శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్‌ను రీప్లేస్ చేసే అవకాశం ఉంది. భారత్ తన వరల్డ్ కప్ ప్రయాణాన్ని ముంబైలో అమెరికాతో ప్రారంభించనుంది.

**న్యూజిలాండ్ సిరీస్‌కు భారత తాజా టీ20 జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (మొదటి మూడు టీ20లు), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకూ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రవి బిష్ణోయ్ .

## రోహిత్ శర్మ ఆటపై టీమిండియా కోచ్ కామెంట్స్..



టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ తీవ్రంగా స్పందించాడు. రోహిత్ శర్మ విజయాలను తక్కువ చేసి మాట్లాడటం సరికాదని, డస్కాటే కెరీర్ విజయాలు రోహిత్ సాధించిన వాటిలో ఐదు శాతం కూడా ఉండవని ఘాటుగా విమర్శించాడు. జట్టులో ఉన్న ఆటగాడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం డీమోరలైజింగ్ అని తివారీ అన్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ నేపథ్యంలో డస్కాటే వ్యాఖ్యలు చేశాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన మనోజ్ తివారీ, డస్కాటే మాట్లాడే ముందు ఆలోచించాల్సిందన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆటగాడిగా, కెప్టెన్‌గా రోహిత్ శర్మ సాధించిన విజయాలతో పోలిస్తే డస్కాటే కెరీర్ విజయాలు ఐదు శాతం కూడా ఉండవని ఘాటుగా స్పందించాడు. "పూర్తి గౌరవంతోనే నేను ర్యాన్ టెన్ డస్కాటేకు చెప్పాలనుకుంటున్నాను. ఆయన నాలుగేళ్లు నాతో కలిసి కేకేఆర్‌లో ఉన్నారు. మంచి మనిషే కానీ ఇలాంటి వ్యాఖ్యలు చేసే ముందు ఆలోచించాలి. ఆయన నెదర్లాండ్స్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడారు. గౌరవంతోనే చెబుతున్నాను.. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆయన ప్రదర్శన, రోహిత్ శర్మ సాధించిన విజయాల్లో ఐదు శాతం కూడా ఉండదు. అది కేవలం బ్యాటర్‌గా మాత్రమే కాదు, కెప్టెన్‌గా కూడా," అని తివారీ ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. ఈ వ్యాఖ్యలు జట్టు మోరాల్‌పై ప్రభావం చూపుతాయంటూ తివారీ మరింత ఆగ్రహం వ్యక్తం చేశాడు. జట్టు మేనేజ్‌మెంట్‌లో ఉండి, స్వయంగా జట్టులో ఉన్న ఆటగాడిపై ఇలా మాట్లాడటం నిరుత్సాహపరచే విషయమని చెప్పాడు. "రోహిత్ దేశానికి ఎంతో ఆనందాన్ని అందించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కూడా గెలిపించాడు. అలాంటి ఆటగాడిపై, అతను జట్టులో ఉండగానే ఇలాంటి మాటలు మాట్లాడటం చాలా డీమోరలైజింగ్. ఆయన ఇంట్లో కూర్చొని వ్యాఖ్యలు చేయడం లేదు, జట్టు మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఉన్నాడు. ఇలాంటి వ్యాఖ్యలు ఎందుకు చేశాడో తెలియదు. దీనిపై ఆయన ఆలోచించుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి మాటలు చేయకూడదు," అని తివారీ అన్నాడు.

## అండర్ 19 వరల్డ్‌కప్‌లో నో హ్యాండ్ షేక్



అండర్ - 19 వరల్డ్ కప్‌లో భారత్ - బంగ్లాదేశ్ మ్యాచ్‌లో టాస్ వద్ద హ్యాండ్‌షేక్ జరగకపోవడం చర్చనీయాంశమైంది. రాజకీయ, క్రికెట్ ఉద్రిక్తతలు జూనియర్ స్థాయికి కూడా పాకాయనిపిస్తోంది. ఐపీఎల్ కాంట్రాక్టులు, టీ 20 వరల్డ్ కప్ వేదిక వివాదాల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. బంగ్లాదేశ్ వైస్ కెప్టెన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ ప్లేయింగ్ 11లో ఉన్నప్పటికీ టాస్ సమయంలో వైస్ కెప్టెన్ రావడం గమనార్హం. భారత్ ఉ బంగ్లాదేశ్ మధ్య కొనసాగుతున్న రాజకీయ, క్రికెట్ ఉద్రిక్తతలు తాజాగా అండర్-19 వరల్డ్ కప్ వేదికపై కూడా స్పష్టంగా కనిపించాయి. అండర్-19 వరల్డ్ కప్ 2026లో భాగంగా గ్రూప్-ఏ మ్యాచ్‌లో ఇరు జట్లు తలపడిన సమయంలో, టాస్ వద్ద చోటు చేసుకున్న పరిణామం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. టాస్ సమయంలో భారత జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రే, బంగ్లాదేశ్ వైస్ కెప్టెన్ జావద్ అబ్రార్ మధ్య సంప్రదాయ హ్యాండ్‌షేక్ జరగకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఆశ్చర్యకరంగా, ఈ మ్యాచ్‌కు బంగ్లాదేశ్ కెప్టెన్ అజీజుల్ హకీమ్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉన్నప్పటికీ, టాస్‌కు మాత్రం వైస్ కెప్టెన్ జావద్ అబ్రార్ వచ్చాడు. వర్షం కారణంగా ఆలస్యమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన అబ్రార్, పిచ్ తడిగా ఉందని పేర్కొంటూ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. టాస్ సందర్భంగా పిచ్ పరిస్థితులు, జట్టు కాంబినేషన్‌పై మాట్లాడినప్పటికీ హ్యాండ్‌షేక్ లేకపోవడమే మ్యాచ్‌కు ముందు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో 2025 ఆసియా కప్, మహిళల వరల్డ్ కప్‌ల సమయంలో భారత్ ఉ పాకిస్తాన్ జట్ల మధ్య కూడా ఇలాంటి హ్యాండ్‌షేక్ వివాదాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే వైఖరి బంగ్లాదేశ్‌పై కూడా విస్తరించినట్లు కనిపిస్తోంది. ఇటీవల భారత్ ఉ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య ఐపీఎల్ కాంట్రాక్టుల రద్దు, 2026 టీ20 వరల్డ్ కప్ వేదికపై వివాదాలు, భద్రతా అంశాలపై విభేదాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఈ ఉద్రిక్తతలు సీనియర్ క్రికెట్‌కే కాకుండా ఇప్పుడు జూనియర్ వరల్డ్ కప్‌కూ ప్రభావం చూపడం గమనార్హం. టాస్ అనంతరం జావద్ అబ్రార్ మాట్లాడుతూ "పిచ్ తడిగా ఉంది. తొలి 10ఉ15 ఓవర్లలో బౌలర్లు లాభపడతారని భావించి ముందుగా ఫీల్డింగ్ తీసుకున్నాం. మా జట్టు ఈ టోర్నీకి బాగా సిద్ధమైంది. ఇద్దరు ఆల్‌రౌండర్లు ఈరోజు ఆడుతున్నారు" అని పేర్కొన్నాడు. భారత కెప్టెన్ ఆయుష్ మాత్రే మాట్లాడుతూ "మేమూ ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. కానీ ఇప్పుడు బ్యాటింగ్‌కు సిద్ధంగా ఉన్నాం. జట్టులో ఎలాంటి మార్పులు లేవు" అని చెప్పాడు.





# రెడ్ గౌనులో మెరిసిపోతున్న రాజాసాబ్ బ్యూటీ.



సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించిన ప్రభాస్ హారర్ ఫాంటసీ చిత్రం 'ది రాజాసాబ్'లో తనదైన నటనతో మెప్పించిన అందాల ముద్దుగుమ్మ రిద్ధి కుమార్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో అనిత అనే కీలక పాత్రలో అలరించిన రిద్ధి, కేవలం తన గ్లామర్‌తోనే కాకుండా నటనతోనూ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ముగ్గురు హీరోయిన్లు ఉన్న ఈ సినిమాలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకోవడం విశేషం. గతంలో డార్లింగ్ ప్రభాస్ సరసన 'రాధేశ్యామ్' చిత్రంలో నటించిన ఈమెకు ఇది రెండో అవకాశం కావడం, అది కూడా బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఆమె ఆనందానికి అవధులు లేవు. ప్రస్తుతం ఈ విజయ గర్వంలో ఉన్న రిద్ధి, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు కుర్రాళ్ల గుండెల్లో సెగలు రేపుతున్నాయి. గాఢమైన ఎరుపు రంగు షార్ట్ గౌనులో మెరిసిపోతూ, తళుకులీనే సోయగాలతో సెగలు రేపుతున్న రిద్ధి ఫోటోలు చూస్తుంటే దేవకన్య భువికి దిగివచ్చిందా అన్నట్లుగా ఉన్నాయి. ఈ ఫోటోలకు ఆమె ఇచ్చిన 'లిటిల్ రెడ్ రైడింగ్ హుడ్ లేదా రెడ్ రెబల్‌వుడ్?' అనే క్యాప్షన్ ఆమెలోని స్నేహపూర్వకమైన మరియు ధైర్యవంతమైన స్వభావాన్ని తెలియజేస్తోంది. రెడ్ కలర్ అవుట్‌ఫిట్‌లో ఆమె ఇచ్చిన కిల్లర్ ఎక్స్‌ప్రెషన్స్ మరియు ఫోజులు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. రాజాసాబ్ సినిమాలో ఆమె పాత్రకు లభించిన స్పందన తర్వాత టాలీవుడ్‌లో ఈమెకు అవకాశాలు క్యూ కడుతున్నాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా వైవిధ్యమైన పాత్రలు చేయాలని రిద్ధి ఆశిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట విపరీతంగా షేర్ అవుతూ వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఆమె అందాన్ని పొగుడుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తన స్టైల్ మరియు ఫిట్‌నెస్‌తో యువతను ఆకర్షిస్తున్న రిద్ధి కుమార్, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ ప్రాజెక్టులతో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్‌తో వరుసగా రెండు సినిమాలు చేయడం ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్‌గా మారింది. ఈ లేటెస్ట్ రెడ్ హాట్ ఫోటోషూట్ ఆమె క్రేజ్‌ను మరింత పెంచిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ విధంగా వరుస విజయాలతో దూసుకుపోతున్న రిద్ధి కుమార్, కేవలం వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లోనూ తన సత్తా చాటుతోంది. 'ది రాజాసాబ్' చిత్రంలో ఆమె పోషించిన అనిత పాత్రలో ఉన్న అమాయకత్వం మరియు ధైర్యం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి. ముఖ్యంగా ప్రభాస్‌తో ఆమె కెమిస్ట్రీ స్క్రీన్ మీద చాలా క్లాసీగా కనిపిస్తుందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. గతంలో 'రాధేశ్యామ్'లో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డా, 'ది రాజాసాబ్' ఆమె కెరీర్‌కు అసలైన బ్రేక్ ఇచ్చిందని చెప్పవచ్చు. ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలోనూ రిద్ధి తనదైన శైలిలో చురుగ్గా పాల్గొని, సినిమా మీద అంచనాలను పెంచడంలో తోడ్పడింది. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆమె రెడ్ గౌన్ ఫోటోలు చూస్తుంటే, ఆమె కేవలం పక్కింటి అమ్మాయి పాత్రలకే కాకుండా హై-ఎండ్ ఫ్యాషన్ మరియు గ్లామరస్ రోల్స్‌కు కూడా పర్ఫెక్ట్ అని నిరూపిస్తోంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఫాలోయింగ్ కూడా ఈ మధ్య కాలంలో మిలియన్ల సంఖ్యలో పెరగడం ఆమె పెరుగుతున్న పాపులారిటీకి నిదర్శనం. రిద్ధి కుమార్ ఫిట్‌నెస్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటుందని, యోగా మరియు హెల్తీ డైట్ ద్వారా తన సౌందర్యాన్ని కాపాడుకుంటుందని సమాచారం. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలకు వేల సంఖ్యలో లైకులు, కామెంట్లు వస్తూనే ఉన్నాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు సైతం ఈ 'రాజాసాబ్' బ్యూటీని తమ తదుపరి చిత్రాల్లో నటింపజేయాలని చర్చలు జరుపుతున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. కేవలం తెలుగులోనే కాకుండా ఇతర దక్షిణాది భాషల నుండి కూడా ఆమెకు పిలుపులు అందుతున్నాయి. రిద్ధి కుమార్ ఎంపిక చేసుకునే కథలు మరియు పాత్రలు వైవిధ్యంగా ఉండటం వల్లే ఆమెకు ఈ స్థాయిలో క్రేజ్ దక్కుతోంది. రాబోయే రోజుల్లో పెద్ద హీరోల సరసన ఆమె మరిన్ని అవకాశాలు అందుకుని స్టార్ హీరోయిన్‌గా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది. ఆమెలోని టాలెంట్, గ్లామర్ మరియు డెడికేషన్ చూస్తుంటే రిద్ధి కుమార్ టాలీవుడ్‌లో సుదీర్ఘ కాలం పాటు కొనసాగుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వెనక్కి తగ్గని 'పెద్ది'..




రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదల వాయిదా పడుతుందని గత కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇంకా వర్క్ పెండింగ్ ఉందని, అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు రాకపోవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో చరణ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో విడుదలపై క్లారిటీ ఇచ్చారు. ముందుగా అనౌన్స్ చేసిన డేట్ కే సినిమా వస్తుందని తెలిపారు. మరోవైపు చిత్ర బృందం తదుపరి షెడ్యూల్ షూటింగ్ మొదలు పెట్టడానికి సన్నద్ధం అవుతోంది. దీని గురించి తాజాగా ఎక్స్ లో ఓ పెట్టింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'పెద్ది'. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. భారీ బడ్జెట్ తో స్టార్ క్యాస్టింగ్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాని రూపొందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని మార్చి నెలాఖరున విడుదల చేయనున్నట్లు మేకర్స్ చాలా రోజుల క్రితమే ప్రకటించారు. అయితే ఈ మూవీ వాయిదా పడుతుందంటూ గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై తాజాగా రామ్ చరణ్ క్లారిటీ ఇచ్చేశారు. 'పెద్ది' సినిమాని 2026 మార్చి 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. సినిమా నుంచి వచ్చే ప్రతీ ప్రమోషనల్ మెటీరియల్ లో అదే డేట్ మెన్షన్ చేస్తున్నారు. అయినప్పటికీ మూవీ పోస్ట్ పోన్ అవుతుందనే రూమర్స్ వస్తున్నాయి. ఇంకా ముప్పై రోజుల వర్క్ పెండింగ్ ఉందని, సంక్రాంతి పండగ తర్వాత నాన్ స్టాప్ గా షూటింగ్ చేసినా విడుదలకు, పోస్ట్ ప్రొడక్షన్ కు, పబ్లిసిటీకి గట్టిగా నెల రోజుల టైమ్ కూడా ఉండదని, అందుకే పెద్ది చెప్పిన సమయానికి రావడం కష్టమే అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్ చరణ్.. 'పెద్ది' సినిమా విడుదలపై స్పందించారు. మార్చి 27న మూవీ రిలీజ్ కానున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటిదాకా చేయని సరికొత్త రోల్ లో కనిపిస్తానని పేర్కొన్నారు. చరణ్ స్వయంగా మరోసారి విడుదల తేదీపై క్లారిటీ ఇవ్వడంతో.. వాయిదా పుకార్లకు తెరపడింది. అదే సమయంలో 'ది ప్యారడైజ్' సినిమా వాయిదా పడుతుందా? అనే కొత్త చర్చకు తెరలేపింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్'. ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేస్తామని చిత్ర బృందం చెబుతూ వస్తోంది. కానీ 'పెద్ది' వస్తే మాత్రం పారడైజ్ వెనక్కి తగ్గే అవకాశాలే ఎక్కువ అనే టాక్ వినిపిస్తోంది. అందులోనూ నాని సినిమా వర్క్ ఇంకా చాలా ఉందని, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేయడానికి, ప్రమోషన్స్ గట్రా చేసుకోడానికి సమయం సరిపోకపోవచ్చనే కామెంట్స్ ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తున్నాయి. అందుకే మార్చిలో రావడం కష్టమే అనే మాట వినిపిస్తోంది. మరి త్వరలోనే మేకర్స్ దీనిపై క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఇదిలా ఉంటే 'పెద్ది' నెక్ట్స్ షెడ్యూల్ స్టార్ట్ చేయడానికి టీమ్ రెడీ అవుతోంది. తాజాగా మేకర్స్ సోషల్ మీడియా వేదికగా షూటింగ్ అప్డేట్ ఇచ్చారు. రామ్ చరణ్ సన్నద్ధం అవుతున్న ఫోటోలను షేర్ చేస్తూ.. తదుపరి షెడ్యూల్ చిత్రీకరణ కోసం పూర్తి ఉత్సాహంతో ఉన్నాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్ది మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతుందని మరోసారి ప్రకటించారు. 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ నటుడు శివరాజ్ కుమార్, బాలీవుడ్ యాక్టర్ దివ్యేందు శర్మ, జగపతిబాబు, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. త్వరలోనే సెకండ్ సింగిల్ రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.




## ఆరేళ్ల తర్వాత ఈ సంక్రాంతి సంతృప్తి ఇచ్చింది



సంక్రాంతి కానుకగా విడుదలై థియేటర్లలో నవ్వుల వర్షం కురిపిస్తున్న 'అనగనగా ఒక రాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హీరో నవీన్ పొలిశెట్టి నటించిన ఈ చిత్రం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.41.2 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. థాంక్యూ మీట్‌లో నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "ఆరేళ్ల తర్వాత నాకు సంపూర్ణ సంతృప్తినిచ్చిన సంక్రాంతి ఇది. ప్రేక్షకులు, మీడియా, డిస్ట్రిబ్యూటర్ల మద్దతుతో ఈ విజయం సాధ్యమైంది" అన్నారు. హీరోయిన్ మీనాక్షి చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి థియేటర్లలో నవ్వుల వర్షం కురిపిస్తూ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం దిశగా దూసుకుపోతున్న చిత్రం అనగనగా ఒక రాజు . యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటించిన ఈ సినిమా, పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు, యువత థియేటర్లకు క్యూ కడుతున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కథానాయికగా మీనాక్షి చౌదరి నటించారు. నవీన్ పొలిశెట్టి టైమింగ్, డైలాగ్ డెలివరీ, కామెడీ సెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, మీనాక్షి చౌదరి గ్లామర్‌తో పాటు నటనతో కూడా మంచి మార్కులు కొట్టింది. టెక్నికల్‌గా కూడా సినిమా బలంగా నిలిచింది. కథనానికి తగ్గట్టుగా సంగీతం, నేపథ్య సంగీతం సినిమాకు ఎనర్జీని అందించగా, సినిమాటోగ్రఫీ రంగుల పండుగ వాతావరణాన్ని తెరపై చక్కగా ఆవిష్కరించింది. ఎడిటింగ్ పటిష్టంగా ఉండటంతో కథ ఎక్కడా బోర్ కొట్టకుండా సాగింది. మొత్తం మీద పక్కా సంక్రాంతి ఎంటర్‌టైనర్‌గా 'అనగనగా ఒక రాజు' ప్రేక్షకులను మెప్పిస్తోంది. సినిమాకు వస్తున్న టాక్ కూడా అంతే పాజిటివ్‌గా ఉంది. "చాలా రోజుల తర్వాత థియేటర్లలో కడుపుబ్బా నవ్వుకున్నాం", "ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ సినిమా" అంటూ ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ బలమైన మౌత్ టాక్ ప్రభావంతో విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.41.2 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. పెద్ద సినిమాల పోటీ ఉన్నప్పటికీ, ఈ చిత్రం నిలకడగా వసూళ్ల వర్షం కురిపిస్తూ సంక్రాంతి రేసులో కీలక విజేతగా మారింది. ఈ విజయం నేపథ్యంలో చిత్రబృందం తాజాగా హైదరాబాద్‌లో థాంక్యూ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "ఆరేళ్ల తర్వాత నాకు నిజమైన సంతృప్తిని ఇచ్చిన సంక్రాంతి ఇది. 2020లో వచ్చిన 'అల వైకుంఠపురములో' తర్వాత అంతటి తృప్తిని ఇచ్చిన పండగ ఇదే. ఈ స్థాయి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు" అన్నారు. అలాగే సినిమా విషయంలో మీడియా ఇచ్చిన మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, "చాలామంది నిర్మాతలు కూడా ఈ సినిమా ఆడాలని కోరుకున్నారు. అందరి ఆశీస్సులతోనే ఈ విజయం సాధ్యమైంది. సోషల్ మీడియాలో అభిమానులు చూపుతున్న ప్రేమ అమోఘం. వాళ్లందరిని సంతోషపెట్టే ఒక భారీ అనౌన్స్‌మెంట్ త్వరలో వస్తుంది" అని చెప్పారు. సంక్రాంతికి రెండు పెద్ద సినిమాలు విడుదలైనప్పటికీ డిస్ట్రిబ్యూటర్లు తగినన్ని థియేటర్లు కేటాయించి అండగా నిలిచారని, అందువల్లే రెండు రోజుల్లో రూ.41 కోట్లకు పైగా గ్రాస్ సాధ్యమైందని వెల్లడించారు. నవీన్ పొలిశెట్టిపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపిస్తూ, "ఈ ప్రత్యేకమైన విజయంలో భాగమై, పూర్తి మద్దతు ఇచ్చిన నవీన్‌కు ధన్యవాదాలు" అన్నారు. అలాగే ఏడాది పాటు ఇతర సినిమాలు ఒప్పుకోకుండా ఈ సినిమాకు పూర్తిగా సమయం కేటాయించిన మీనాక్షి చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. సరదాగా, "ఆమెను అలా వేరే సినిమాలు ఒప్పుకోకుండా ఉండమన్నందుకు నా బుర్ర తినేసేది" అంటూ నవ్వులు పూయించారు. నాగవంశీ నిర్మాతగా చేసిన 'గుంటూరు కారం'లో కూడా మీనాక్షి చౌదరి నటించిన విషయం తెలిసిందే. మొత్తంగా, నవ్వులు, వినోదం, పాజిటివ్ వైబ్స్‌తో 'అనగనగా ఒక రాజు' ఈ సంక్రాంతికి ప్రేక్షకులకు పూర్తి స్థాయి పండగ అనుభూతిని అందిస్తూ, బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా పరుగులు పెడుతోంది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com